# కేంద్ర బలగాలతో భద్రత

**పోలింగ్‌కు 72 గంటల ముందు నుంచే చర్యలు**

**సిబ్బందికి సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి దిశానిర్దేశం**



సిటీబ్యూరో, ఏప్రిల్ 28 (నమస్తే తెలంగాణ): సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ల వద్ద సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్స్(సీఏపీఎఫ్) ను నియమించి, పటిష్ట భద్రతను ఏర్పాటు చేస్తున్నట్లు నగర పోలీసు కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఆదివారం బంజారాహిల్స్‌లోని కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో హైదరాబాద్, సికింద్రాబాద్ లోక్‌సభ, కంటోన్మెంట్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్, వివిధ స్థాయిల్లోని ఎన్నికల అధికారులతో కలిసి ఎన్నికల ఏర్పాట్లు, సంబంధిత అంశాలపై సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. మోడల్ కోడ్ ఆఫ్ కండెక్ట్‌ను పక్కాగా అమలు చేయాలని, ఇందులో భాగంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు తనిఖీలు చేయాలన్నారు. నగదు, లిక్కర్ అక్రమ రవాణాను అడ్డుకోవాలని సూచించారు. దీంతో పాటు పోలింగ్‌కు ముందు 72 గంటలు, 48 గంటలు, 24 గంటలు సిబ్బంది తీసుకోవాల్సిన చర్యలు, ఎన్‌ఫోర్స్‌మెంట్, తదితర అంశాలపై అధికారులు, సిబ్బందికి వివరించారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లతో పాటు డీఆర్‌సీ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పటిష్ట భద్రతను ఏర్పాటు చేస్తూ, ఎన్నికల కమిషన్ ఆదేశాలను పక్కాగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎన్నికల పరిశీలకులు ఐఏఎస్, ఐపీఎస్, ఐఆర్‌ఎస్ అధికారులు డాక్టర్ సరోజ్‌కుమార్, శ్రీవిద్య, అనుదీప్ దురిశెట్టి, హేమంత్ కేశవ్, శశాంక్ ఆనంద్, అమిత్ శుక్ల, సెంథిల్ కుమారన్‌తో పాటు నగర అదనపు సీపీ విక్రమ్ సింగ్ మాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో క్యాబ్ డ్రైవర్ ఆత్మహత్య

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 28: ఆర్థిక ఇబ్బందులతో క్యాబ్ డ్రైవర్ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పేట్ బషీరాబాద్ పోలీసుల కథనం ప్రకారం.. మెదక్ జిల్లా శంకరంపేటకు చెందిన మహేశ్(28) నగరానికి వచ్చి కొంపల్లిలోని నార్త్ ఎన్‌సీఏల్‌లో ఉంటూ.. క్యాబ్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. కాగా, ఇటీవల ఒక ట్రాలీ ఆటోను కొనుగోలు చేశాడు. ఆర్థిక ఇబ్బందులతో మనోవేదనకు గురైన అతడు ఆదివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# స్నాచింగ్ ఫోన్లు.. సూడాన్‌కు..


**ముంబై విమానాశ్రయం అడ్డాగా..**

**సెల్‌ఫోన్ ఎక్స్‌పోర్టు దందా**

**దేశ వ్యాప్తంగా నెట్‌వర్క్**

**జగదీశ్ మార్కెట్ అడ్డాగా**

**చోరీ ఫోన్ల కొనుగోలు**



సిటీబ్యూరో, ఏప్రిల్ 28 (నమస్తే తెలంగాణ): స్నాచింగ్ చేసిన సెల్‌ఫోన్లను తక్కువ ధరకు జగదీశ్ మార్కెట్‌లో కొనుగోలు చేస్తున్నారు. ఈ ఫోన్లను ప్రతి 15 రోజులకొకసారి సూడాన్‌కు పంపిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఒక్కోసారి వెయ్యి, రెండు వేల ఫోన్లను ముంబై పోర్టు నుంచి అడ్డదారిలో కంటైనర్ల ద్వారా సూడాన్ దేశానికి తరలిస్తున్నారు. ఇటీవల సౌత్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అంతర్జాతీయ సెల్‌ఫోన్ చోరీ రాకెట్‌ను వెలుగులోకి తెచ్చి.. 12 మంది స్వదేశీయులు, ఐదుగురు సూడాన్ దేశస్తులను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి 703 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ సెల్‌ఫోన్లు సూడాన్ దేశస్తుల వద్దకు ఎలా చేరుతున్నాయి.. సూడాన్ దేశస్తులు ఎలా వాటిని తమ దేశానికి తరలిస్తున్నారు.. అనే అంశంపై పోలీసులు లోతుగా దర్యాప్తు చేయడంతో విస్తుపోయే విషయాలు బయటకొచ్చాయి. సికింద్రాబాద్‌కు చెందిన మహ్మద్ ముజిమిల్ అలియాస్ ముజ్జు, అతడి స్నేహితుడు సయ్యద్ అబ్రార్‌తో పాటు మరో 10 మంది కలిసి ఓ ముఠాగా ఏర్పడ్డారు. ఈ ముఠాలోని కొందరు సెల్‌ఫోన్లు దొంగిలించగా.. మరి కొందరు ఆ ఫోన్లను జగదీశ్ మార్కెట్లో విక్రయిస్తున్నారు. ఈ ముఠా రాత్రి సమయంలో ఒంటరిగా వెళ్తున్న వారిని లక్ష్యంగా చేసుకొని, సెల్‌ఫోన్లను లాక్కుని పారిపోతుంది. ఇదిలా ఉండగా.. బిజినెస్ వీసాపై భారత్‌కు వచ్చిన సూడాన్ దేశానికి చెందిన ఖలీద్ అదెనబాగి మహ్మద్ అల్బద్వి మాసబ్‌ట్యాంక్‌లో సెల్‌ఫోన్ దుకాణాన్ని నిర్వహిస్తున్నాడు. అతడు వీసా గడువు పూర్తయిన సూడాన్‌కు చెందిన మరో నలుగురితో కలిసి ఓ ముఠాను ఏర్పాటు చేశాడు.

**తక్కువ ధరకు కొంటూ..!**

నేడు చాలా మంది రూ.15 వేల నుంచి 20 వేలు.. అంతకంటే ఎక్కువ విలువైన ఫోన్లనే కొనుగోలు చేస్తున్నారు. నేరగాళ్లు కొట్టేసిన ఫోన్లలో చాలా వరకు బ్రాండెడ్ ఫోన్లు ఉంటున్నాయి. స్నాచింగ్ చేసిన సెల్‌ఫోన్లను విక్రయించేందుకు నేరగాళ్లు జగదీశ్ మార్కెట్‌కు వెళ్లగానే.. అక్కడ ఈ ఫోన్లు కొనుగోలు చేసే ముఠాలు ఉంటున్నాయి.

సెల్‌ఫోన్ విలువ రూ.15 వేలు ఉంటే, దానిని రూ.5 వేల నుంచి 7 వేల వరకు స్నాచర్స్ విక్రయిస్తున్నారు. ఈ ఫోన్లను రూ.7 నుంచి 9 వేల వరకు సూడాన్ దేశస్తులకు ముఠా సభ్యులు విక్రయిస్తున్నారు. సూడాన్ దేశస్తులు ఇక్కడ కొనుగోలు చేసిన ఫోన్లను.. ఒక లాట్‌గా తయారు చేస్తున్నారు. సూడాన్ ముఠా.. దేశ వ్యాప్తంగా దొంగిలించిన ఫోన్లను కొనుగోలు చేసే నెట్‌వర్క్‌ను నిర్వహిస్తున్నది. దీంతో 10 నుంచి 15 రోజుల వ్యవధిలోనే 1000 నుంచి 2000 వేల కంటే ఎక్కువగానే ఫోన్లు జమ చేస్తున్నారు. ఈ ఫోన్లను ముంబై విమానాశ్రయం ద్వారా అడ్డదారిలో సూడాన్ దేశానికి తరలిస్తున్నారు.

**ఎక్స్‌పోర్టు ముసుగులో..!**

సూడాన్ దేశం నుంచి చాలా మంది బిజినెస్ వీసాపైనే వస్తున్నారు. అదే దేశానికి చెందిన ఖలీద్ కూడా బిజినెస్ వీసాపైనే వచ్చాడు. స్నాచింగ్ చేసిన సెల్‌ఫోన్లను మాసబ్‌ట్యాంక్‌లోని తన రూమ్‌లోనే నిలువజేశాడు. ఆ ఫోన్లను ప్యాక్‌చేసి, రోడ్డు మార్గంలో వాటిని ముంబైకి తరలిస్తారు. ముంబై పోర్టులో తమకున్న పరిచయాలతో చేపలు ఎక్స్‌పోర్టు చేసే బాక్స్‌ల మాదిరిగా ఉండే డబ్బాలలో సెల్‌ఫోన్లను దాచి, సూడాన్ దేశానికి పంపిస్తున్నారు. అధికారికంగా మాత్రం.. తాము బట్టల వ్యాపారం చేస్తున్నామని చెబుతారు. వ్యాపారం ముసుగులో భారత్ నుంచి సూడాన్ దేశానికి సెల్‌ఫోన్లు రవాణా అవుతున్నట్టు పోలీసులు గుర్తించారు. గత నాలుగు నెలలుగా ఈ ముఠా అపహరించిన సెల్‌ఫోన్లను సూడాన్ దేశానికి పంపిస్తున్నట్లు పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఈ ముఠా నెట్‌వర్క్‌పై ఇంకా లోతైన దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రభుత్వ స్థలం ఆక్రమణకు యత్నం..

బంజారాహిల్స్, ఏప్రిల్ 28: ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తుండటంతోపాటు రెవెన్యూ సిబ్బంది విధులను అడ్డుకున్న వ్యక్తిపై బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. షేక్‌పేట మండల పరిధిలోని ఎమ్మెల్యే కాలనీలో సర్వే నంబర్ 102/1, టీఎస్-1, బ్లాక్-జే, వార్డు-12లోని ప్రభుత్వ స్థలంపై అనేక వివాదాలు కోర్టులో నడుస్తున్నాయి. ఈ స్థలాన్ని సునీల్‌రెడ్డి అనే వ్యక్తి ఆక్రమించేందుకు యత్నిస్తుండటంతో పాటు బోగస్ పత్రాలు సృష్టించి, జీహెచ్‌ఎంసీ అనుమతుల కోసం దరఖాస్తు చేసుకోగా తిరస్కరించారు. అయినప్పటికీ స్థలంలో గదులు నిర్మించడంతో ఈ నెల 20న షేక్‌పేట మండల రెవెన్యూ సిబ్బంది అక్కడికి వెళ్లి కూల్చివేతలు చేపట్టారు. రెవెన్యూ సిబ్బంది విధులను అడ్డుకున్న సునీల్ రెడ్డి, తదితరులపై చర్యలు తీసుకోవాలని షేక్‌పేట తాసీల్దార్ అనితారెడ్డి ఇచ్చిన ఫిర్యాదుతో ఆదివారం వారిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

## మద్యం మత్తులో దాడి ..

బంజారాహిల్స్,ఏప్రిల్ 28: పబ్‌లో మద్యం సేవించిన అనంతరం రోడ్డుపై న్యూసెన్స్‌కు పాల్పడటంతో పాటు ఓ వ్యక్తిపై దాడి చేసిన యువకులపై ఫిలింనగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్‌నం. 10లో నివాసం ఉంటున్న అశ్వక్ ఖాన్ జుమోటో డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. శనివారం అర్ధరాత్రి మణికొండలో ఫుడ్ డెలివరీ చేసి, ఫిలింనగర్ మీదుగా ఇంటికి వెళ్తున్నాడు. ఫిలింనగర్‌లోని ఓ పబ్‌లో మద్యం సేవించి బయటకు వచ్చిన రాకేశ్ రోడ్డుపై న్యూసెన్స్‌కు పాల్పడడంతో పాటు అశ్వక్ ఖాన్ వాహనాన్ని అడ్డుకుని దుర్భాషలాడాడు. దీంతో మాటామాటా పెరగడంతో రాకేశ్, స్నేహితుడు సంతోష్, తదితరులు అశ్వక్‌ఖాన్‌పై దాడికి పాల్పడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు.. అక్కడికి చేరుకుని నిందితులను అదుపులోకి తీసుకున్నారు. బాధితుడి ఫిర్యాదుతో నిందితులపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

## చిట్టీ డబ్బుల విషయంలో గొడవ

బంజారాహిల్స్, ఏప్రిల్ 28: చిట్టీ డబ్బులు ఇవ్వడం లేదన్న కోపం తో ఆటో డ్రైవర్‌పై దాడికి పాల్పడిన వ్యక్తులపై ఫిలింనగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. వినోభానగర్‌కు చెందిన ఆటో డ్రైవర్ కె.కిషన్ అదే ప్రాంతంలో నివాసం ఉంటున్న వెంకటేశ్వర్‌రాజ్ వద్ద 2 లక్షల చిట్టీ వేసి.. పాడాడు. 15 నెలల పాటు చిట్టీ డబ్బులు చెల్లించి.. అనంతరం చెల్లించలేదు. ఈ విషయంపై వారిమధ్య వివాదం నడుస్తోంది. శనివారం స్పైసీ ఫుడ్ సెంటర్ వద్ద కిషన్ కనిపించగా.. వెంకటేశ్వర్‌రావు, అతడి కొడుకులు చిట్టీ డబ్బులు ఇవ్వాలంటూ దాడి చేశారు. దీంతో బాధితుడు కిషన్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# భారీ శబ్దాలు.. ర్యాష్ డ్రైవింగ్

**కారు డ్రైవర్‌పై కేసు నమోదు**

బంజారాహిల్స్,ఏప్రిల్ 28: మితిమీరిన వేగం, భారీ శబ్దాలు వచ్చే విధంగా సైలెన్సర్లను ఏర్పాటు చేసిన కారు డ్రైవర్‌పై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. శనివారం రాత్రి పదిన్నర సమయంలో జూబ్లీహిల్స్‌లో అత్యంత వేగంతో కారు దూసుకువెళ్లడంతో పాటు భారీ శబ్ద కాలుష్యాన్ని కలిగిస్తోందని స్థానికులు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు కారును అడ్డుకున్నారు. అది 2008 మోడల్ హోండా సివిక్ కారు కాగా.. దానిని రీమోడలింగ్ చేయడంతో పాటు సైలెన్సర్లను, డోర్లను కూడా మార్చినట్లు గుర్తించారు. ప్రజలకు అసౌకర్యం కలిగించడంతో పాటు ర్యాష్ డ్రైవింగ్‌కు పాల్పడిన టోలీచౌకికి చెందిన డ్రైవర్ ఎండీ అనీస్ ఆథిల్‌పై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.



పోలీసులకు పట్టుబడిన కారు

# విదేశీ సీసాలో.. నకిలీ సారా

**మహారాష్ట్ర కేంద్రంగా..**

**నగరంలో జోరుగా నకిలీ మద్యం**

**ఇద్దరి అరెస్టు.. రూ.85.20 లక్షల సొత్తు స్వాధీనం**

సిటీబ్యూరో, ఏప్రిల్ 28 (నమస్తే తెలంగాణ): మహారాష్ట్ర కేంద్రంగా నగరానికి విదేశీ ముసుగులో నకిలీ మద్యాన్ని తరలిస్తున్న ముఠాను శంషాబాద్ డీటీఎఫ్ అధికారులు పట్టుకున్నారు. ముఠాలోని ఇద్దరిని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ.85.20 లక్షల విలువజేసే సొత్తును స్వాధీనం చేసుకున్నారు. శంషాబాద్ డీపీఈఓ కృష్ణప్రియ, డీటీఎఫ్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కథనం ప్రకారం.. మహారాష్ట్రకు చెందిన సామ్ గోస్వామి అలియాస్ రాహుల్ విదేశీ మద్యం ముసుగులో పెద్ద ఎత్తున నకిలీ మద్యాన్ని సరఫరా చేస్తున్నాడు. నగరానికి చెందిన ఫరూక్ ఆ నకిలీ విదేశీ మద్యాన్ని రాహుల్ వద్ద నుంచి కొనుగోలు చేసి, ప్రైవేటు ట్రావెల్ బస్సుల్లో నగరానికి తీసుకువచ్చి, ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నాడు. సమాచారం అందుకున్న శంషాబాద్ డీటీఎఫ్ అధికారులు శనివారం బండ్లగూడ కాళీ మందిర్ వద్ద రూట్ వాచ్ నిర్వహించారు. అటుగా వెళ్తున్న డాల్ఫిన్ ట్రావెల్స్ బస్సును ఆపి, తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో పెద్ద ఎత్తున విదేశీ మద్యం బయటపడింది. ఈ మేరకు అధికారులు




బస్సు డ్రైవర్ అత్తర్ మహ్మద్‌తో పాటు ఫరూక్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా.. పట్టుబడిన మద్యం నకిలీదని తేలింది. నిందితులిద్దరిని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ.85.20లక్షల విలువజేసే మద్యం బాటిళ్లు, బస్సు, సెల్‌ఫోన్‌ను సీజ్ చేశారు.

# తాగిన మైకంలో స్నేహితుల మధ్య గొడవ

**చికిత్స పొందుతూ ఒకరి మృతి**

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 28 : తాగిన మైకంలో స్నేహితుల మధ్య తలెత్తిన గొడవలో తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చేరి, చికిత్స పొందుతున్న ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన కేపీహెచ్‌బీ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్‌రావు కథనం ప్రకారం.. ప్రకాశం జిల్లాకు చెందిన హరినారాయణ (38)కు భార్యా పిల్లలు ఉన్నారు. బతుకుదెరువు కోసం నగరానికి వచ్చి, కేపీహెచ్‌బీ కాలనీ సర్ధార్‌పటేల్ నగర్‌లోని ఓ ప్రైవేట్ హాస్టల్ ఉంటున్నాడు. రియల్ ఎస్టేట్ రంగంలో ప్రకాశం జిల్లాకు చెందిన అంజిరెడ్డి (27), రవి (32) పరిచయమయ్యారు. వీరంతా కలిసి కొద్ది రోజులు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసి విడిపోయారు. ఈ నెల 26న మధ్యాహ్నం ప్రగతినగర్‌లోని వైన్స్ వద్ద పర్మిట్ రూంలో వీరంతా కలిసి మద్యం తాగారు. తాగిన మైకంలో హరినారాయణ, అంజిరెడ్డి మధ్య రియల్ ఎస్టేట్, వ్యక్తిగత విషయాల్లో గొడవ మొదలైంది. వారిద్దరూ రోడ్డుపైకి వచ్చి గొడవపడ్డారు. హరినారాయణ మొదటగా అంజిరెడ్డిపై చేయిచేసుకోగా.. అతడి పన్ను విరిగిపోయింది. దీంతో అంజిరెడ్డి కోపంతో హరినారాయణను కొట్టగా.. రోడ్డుపై పడిపోవడంతో తలకు తీవ్రగాయమైంది. ఈ గొడవను స్నేహితుడు రవి ఆపాడు. తీవ్రగాయాలతో ఉన్న హరి నారాయణను అంజిరెడ్డి, రవి కలిసి బైక్ తీసుకొచ్చి కేపీహెచ్‌బీ కాలనీలోని హాస్టల్ దింపి వెళ్లిపోయారు. తీవ్రగాయాలతో అతడు అపస్మారక స్థితిలోకి వెళ్లిపోగా.. చికిత్స నిమిత్తం గాజులరామారంలో ఓ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అతడు శనివారం రాత్రి మృతి చెందాడు. మృతుడి సోదరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

## వేర్వేరు చోట్ల.. రెండు మృతదేహాలు లభ్యం

అబిడ్స్, ఏప్రిల్ 28 : గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని అబిడ్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ సుమన్ కథనం ప్రకారం.. నిజాం పీజీ కళాశాల ఫుట్‌పాత్‌పై దాదాపు 50 సంవత్సరాల వయసున్న గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతి చెంది ఉన్నట్లు స్థానికులు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, ఉస్మానియా ఆస్పత్రి మార్చురీకి తరలించారు. సమాచారం కోసం అబిడ్స్ పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని ఎస్ఐ కోరారు.

**లంగర్‌హౌస్ పరిధిలో..**

మెహిదీపట్నం: గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన లంగర్‌హౌస్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... లంగర్‌హౌస్ దర్గా సమీపంలో ఆదివారం ఉదయం ఎవరో వ్యక్తి మృతి చెంది పడి ఉండగా.. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారమిచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రి మార్చురీకి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

## సిలిండర్‌తో దాడి.. హత్య

మేడ్చల్, ఏప్రిల్ 28 : ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. ఈ ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన లక్కు (40) శామీర్‌పేట మండలం మురహరిపల్లి గ్రామంలోని లక్ష్మీ దుర్గా కట్టె కోత మిషన్‌లో పని చేస్తున్నాడు. అదే ప్రాంతానికి చెందిన రాజు కూడా ఆ కట్టె కోత మిషన్‌లోనే పని చేస్తున్నాడు. ఇరువురి మధ్య మనస్పర్ధలు తలెత్తి, మూడు రోజులుగా గొడవ పడుతున్నారు. ఆదివారం సాయంత్రం 6 గంటల సమయంలో లక్కు హెయిర్ కటింగ్ చేసుకొని, నిద్రిస్తున్నాడు. ఇదే అదనుగా భావించిన రాజు.. లక్కుపై మినీ సిలిండర్‌తో దాడి చేయడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అనంతరం నిందితుడు రాజు జీనోమ్ వ్యాలీ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు. ఘటనా స్థలికి వెళ్లి పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

## ఐపీఎల్ మ్యాచ్‌పై ఆన్‌లైన్ బెట్టింగ్.. అరెస్టు

బంజారాహిల్స్, ఏప్రిల్ 28: ఐపీఎల్ మ్యాచ్‌పై బెట్టింగ్‌లకు పాల్పడుతున్న వ్యక్తిని ఫిలింనగర్ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. ఫిలింనగర్‌లోని డీజే బార్ వద్ద ఓ వ్యక్తి ఐపీఎల్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు.. రాత్రి 9గంటల సమయంలో అక్కడికి వెళ్లారు. పోలీసులను చూసిన ఓ వ్యక్తి పారిపోయేందుకు ప్రయత్నించాడు. అతడిని పట్టుకుని విచారించగా.. మస్తాన్‌నగర్ నివాసి చెరుకూరి రమేశ్ (27), సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అని తేలింది. మొబైల్ ఫోన్ సహాయంతో 'లోటస్247.బెట్' అనే సైట్‌లో ఆన్‌లైన్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. అతడి వద్ద నుంచి రూ.16వేల నగదు, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్న పోలీసులు, గేమింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## కొనసాగుతున్న తనిఖీలు

**రూ.19.3 కోట్ల నగదు పట్టివేత**

సిటీబ్యూరో, ఏప్రిల్ 28 (నమస్తే తెలంగాణ): లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు గ్రేటర్ వ్యాప్తంగా విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నాయి. ఇందులో భాగంగా ఎన్నికల కోడ్ వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు రూ.19.3 కోట్ల నగదును ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ సీజ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్ తెలిపారు. రూ.8.22 కోట్ల విలువజేసే ఇతర వస్తువులు, 21,422 లీటర్ల అక్రమ మద్యాన్ని పట్టుకున్నట్లు చెప్పారు. 244 మందిపై కేసులు నమోదు చేసి, 242 మందిని అరెస్టు చేసినట్లు కమిషనర్ తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన నగదు, ఇతర వస్తువులపై 512 ఫిర్యాదులు రాగా, వాటిని పరిష్కరించారని, 333 మందిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు పేర్కొన్నారు. 3,024 లైసెన్స్ ఆయుధాలను కూడా డిపాజిట్ చేసినట్లు రోనాల్డ్ రాస్ తెలిపారు. తాజాగా, గడిచిన 24 గంటల వ్యవధిలో రూ.కోటి 53 లక్షల నగదు, రూ.77 లక్షల 52 వేల విలువైన వస్తువులను పట్టుకొని, సీజ్ చేసినట్లు చెప్పారు.

## ముంబై పోలీసులమంటూ బెదిరించి..

**రిటైర్డు ఉద్యోగి నుంచి**

**రూ.34 లక్షలు కాజేసిన సైబర్‌చీటర్స్**

సిటీబ్యూరో, ఏప్రిల్ 28 (నమస్తే తెలంగాణ): మేం ముంబై పోలీసులం.. మీ ఫోన్ నంబర్ నుంచి అసభ్యకరమైన మెసేజ్‌లు వెళ్తున్నాయి.. కేసు నమోదైంది.. అంటూ ఓ రిటైర్డు ఉద్యోగిని బెదిరించిన సైబర్ నేరగాళ్లు రూ.34 లక్షలు కాజేశారు. పోలీసుల కథనం ప్రకారం.. బాధితుడికి స్కైప్‌లో ముంబై. సీబీఐ. జీవోవి. ఇన్ పేరుతో స్కైప్ కాల్ వచ్చింది. వీడియో కాల్‌లో బాధితుడు మాట్లాడటం మొదలుపెట్టగానే.. పోలీసు దుస్తుల్లో ఉన్న సైబర్‌నేరగాళ్లు.. అసభ్యకర మెసేజ్ వస్తున్నాయంటూ ఓ వ్యక్తి ఫిర్యాదు చేశాడు.. నంబర్‌ను పరిశీలిస్తే మీ ఆధార్ కార్డు లింక్ అయ్యింది.. మీపై కేసు నమోదైంది.. వెంటనే మీ నంబర్‌ను బ్లాక్ చేయాలి.. మీరు విచారణకు సహకరించకపోతే వెంటనే అరెస్టు చేస్తామంటూ బెదిరించారు. బాధితుడు తనకు ఎలాంటి సంబంధం లేదని చెప్పి, ఫోన్‌కాల్ కట్ చేశాడు. ఆ తర్వాత మరోసారి నేరగాళ్లు ఇచ్చిన వార్నింగ్‌కు బాధితుడు బెదిరిపోయాడు. విచారణ పూర్తయ్యే వరకు మీరు మాకు సహకరించాలంటూ.. నేరగాళ్లు సూచించారు. మొదట మీ బ్యాంకు ఖాతాల్లో ఉన్న మొత్తం నగదును ప్రభుత్వ ఖజానాకు ఆర్టీజీఎస్‌లో బదిలీ చేయాలని, విచారణ పూర్తయిన మూడు, నాలుగు రోజుల్లో మీ డబ్బు మీకు తిరిగి వచ్చేస్తుందంటూ నమ్మించారు. దీంతో బాధితుడు తన బ్యాంకు ఖాతాలో ఉన్న రూ. 34 లక్షల నగదును నేరగాళ్లు సూచించిన ఖాతాల్లోకి ఆర్టీజీఎస్ ద్వారా బదిలీ చేసుకున్నారు. ఆ తరువాత మరింత డబ్బులు డిపాజిట్ చేయాలంటూ బెదిరించారు. దీంతో ఇదంతా మోసమని గుర్తించిన బాధితుడు.. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

## క్రిప్టో కరెన్సీలో పెట్టుబడి అంటూ..

వెంగళరావునగర్, ఏప్రిల్ 28: క్రిప్టో కరెన్సీలో పెట్టుబడి పేరుతో నలుగురి నుంచి రూ.65,36,590 దోచేసి, మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదైంది. ఎస్ఆర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి కథనం ప్రకారం.. బీకేగూడకు చెందిన బి.విశాల్‌రాజ్ జకారియాస్, ఎం.శ్రీకాంత్, పరుచూరి రామయ్య, నవజీవన్ సికింద్రాబాద్‌లోని ఇవాంజలికల్ స్టూడెంట్స్ ఆఫ్ ఇండియాలో సభ్యులు. వీరికి 2018లో అంగూరి ప్రకాశ్ కుందర్(54) పరిచయమయ్యాడు. క్రిప్టో కరెన్సీలో పెట్టుబడులు పెడితే.. రెండేండ్లలో 248 శాతం డబ్బు వస్తాయంటూ నమ్మబలికాడు. పెట్టుబడులు పెట్టేందుకు ఓ వెబ్‌సైట్ గురించి కూడా వివరించాడు. తన భాగస్వాములు మరో 12 మందిని పరిచయం చేశాడు. నమ్మిన బాధితులు పలు దఫాలుగా మొత్తం రూ.65,36,590 పెట్టుబడిగా పెట్టారు. ఎంతకూ రిటర్న్స్ రాకపోవడంతో పాటు విషయం కోసం బాధితులు ఆరా తీయగా.. నిందితుడు అంగూరి ప్రకాశ్ కుమార్ మొహం చాటేశాడు. చివరకు వెబ్‌సైట్ కూడా పనిచేయలేదు. ఆ వెబ్‌సైట్ నకిలీదని, నిందితుడే క్రియేట్ చేశాడని గుర్తించారు. దీంతో బాధితులు నగర సీసీఎస్‌లో ఫిర్యాదు చేయగా.. ఈ నెల 22వ జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన సీసీఎస్ పోలీసులు.. ఆ తర్వాత కేసును ఎస్ఆర్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

## భార్యకు వేధింపులు.. కేసు

బంజారాహిల్స్, ఏప్రిల్ 28: మద్యం మత్తులో భార్యను వేధింపులకు గురిచేయడంతోపాటు తీవ్రంగా గాయపర్చిన భర్తపై జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం..వెంకటగిరిలో నివాసముంటున్న వీరేందర్ ముకియా, సోనమ్ దేవిలకు 19 ఏళ్ల కిందట పెండ్లి కాగా.. ఐదుగురు పిల్లలున్నారు. కొన్నేండ్లుగా మద్యానికి బానిసగా మారిన వీరేందర్ ముకియా హౌజ్‌కీపింగ్ పనికి వెళ్లే భార్య సోనమ్ దేవిని అకారణంగా కొట్టడం, సూటిపోటీ మాటలతో వేధింపులకు పాల్పడుతున్నాడు. ఈ నేపథ్యంలో పదిహేను రోజుల కిందట కత్తితో దాడి చేశాడు. తాజాగా రెండ్రోజుల కిందట విచక్షణారహితంగా కొట్టడంతో పాటు వేలిని కొరికాడు. దీంతో అపస్మారకస్థితిలోకి వెళ్లిన సోనమ్ దేవిని.. కుమార్తె భారతి స్థానికంగా ఆస్పత్రి లో చేర్చి చికిత్స చేయించింది. తన భర్త వేధింపులు భరించలేకపోతున్నానంటూ ఆదివారం బాధితురాలు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## విద్యుత్ షాక్‌తో ఎలక్ట్రిషన్ మృతి

శంషాబాద్ రూరల్, ఏప్రిల్ 28 : విద్యుత్‌షాక్‌తో ఎలక్ట్రిషన్ మృతి చెందిన సం ఘటన శంషాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..మండలంలోని సుల్తాన్‌పల్లి గ్రామానికి చెందిన మైలారం శ్రీనివాస్ అలియాస్ శ్రీనాథ్(36) ఎలక్ట్రిషియన్. ఆదివారం ఉద యం మండలంలోని చౌదర్‌గూడ గ్రామ పరిధిలోని ఓ ఫాంహౌజ్‌లో బోరుమోటర్ బాగుచేయడానికి వెళ్లాడు. ఒక్కసారిగా విద్యుత్‌షాక్ తగిలి కిందపడిపోయాడు. వెంటనే సదరు ఫాంహౌజ్ సిబ్బం ది 108 అంబులెన్స్‌లో శంషాబాద్ లోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించారు. అప్పటికే మృతి చెందిన్నట్లు వైద్యులు నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నగరంలోని ఉస్మానియా మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**GOLD FINANCE**

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-328121

**PACKERS & MOVERS**

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-328125

**PEST CONTROL**

★చెదలు, బొద్దింకలు నివారణ: న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-327882

**OLD AGE HOME**

★వృద్ధులు & భార్యాభర్తలు A/C & N/C అటాచ్డ్ బాత్‌రూమ్, మేడిపల్లి/ ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు, ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి మరియు 24/7 మెడికల్ సర్వీస్. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. NT-311886

**PLOT FOR SALE**



★శ్రీశైలం హైవేలో 12 ఎకరాలు DTCP లేఅవుట్ LP No. వచ్చింది మార్కెటింగ్‌కు ఇవ్వబడును. అడ్వాన్స్ రూ॥లు కంపల్సరీ ఉంటుంది. 9177619716. NT-328320

**HOUSE FOR SALE**

★G+1 Independent House 110 Sq.Yds, G+2 BHK, 1st Floor 3 Rental Portion @ Subash Nagar, Jeedmetla, Suchitra. Cont: 6300279640. NT-311894

**TO-LET**

★For Rent Next to Chikkadpally Metro available 2000 ft i spread on G+2 floors with Terrace access. deal for any. Investor/ enreprenuer 2start back-pack hostel for girls 48 capacity in bunk beds. charging between 3 to 4k per month. 9948350002 NT-328339

**COMMERCIAL FOR SALE**

★Commercial 1st Floor Abids 3528 Sft. Attached Men/Women Rest rooms. Most Suitable for BPO. Chance Deal. Rs.5,299/ Sft. clr Title. no dedicated parking. 9948350002 NT-328338

**WANTED**

★Drivers, Ayahs, Sisters, DMOs, Gynec, Specialists Sreedhar Kidney ivf Polyclinics, Mehidipatnam Gachibowli. Ph: 9000031893, 9059343005, 9848030473 NT-311893

★స్త్రీ/పు॥లు సెక్యూరిటీ గార్డ్స్ ASO, Qly: 10th-డిగ్రీ 8 గం॥లు జీతం: 25 to 35 వేలు, Ex సర్వీస్‌మెన్ 8 గం॥లు జీతం: 30 వేలు, హౌస్ కీపింగ్ 12 వేలు -15వేలు All ఏరియాస్. ఫోన్: 9010121804. NT-311995

**WANTED**

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీకి మార్కెటింగ్ చేయుటకు Executives (M) Insurance Agents, రిటైర్డ్ ఎంప్లాయిస్, హౌస్‌వైఫ్స్ Any Business Persons, Students, Agents (పార్ట్ /ఫుల్ టైమ్) కావలెను. Fixed Salaries, Commissions, Incentives & Foreign Trips. Ph: 7355469999 / 8143111155. NT-1215

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899, 9640468899 NT-311840-All

★CIVIL Site Engineer with Experience 5 Years Job Location: Chandanagar, Contact: +91 9912990546 NT-328215

**వేదమూర్తులు కావలెను**

★వివాహము, ఉపనయనము, పుట్టినరోజు, వ్రతములు, కర్మ నిర్వహించుటకు, శైవ, వైష్ణవ, వేదమూర్తులు కావలెను. సంప్రదించండి: 9951868349 NT-311997

**అర్జెంటుగా కావలెను**

★RTC లో పనిచేయుటకు ITI Motor, Diesel Machanics, Electricians and సెక్యూరిటీ గార్డ్స్ కావలెను (వసతి సౌకర్యం కలదు) Ph: 040-66366664, 9246663777, 9392663777. NT-311994

**CHANGE OF NAME**

★I, GALI GALA ABHIRAM, S/o. GALI GALLA NARESH, R/o.5.8.69.158, Indira Nagar, Balanagar, Medchal-Malkajgiri-Dist - 500037, Telangana Changed my Name as GALI GALLA CHARAN ABHIRAM NT-311842

**LOST**

★I, MOHAMMED SALIM MALIK S/o MOHAMMED RAMZAN MALIK R/o 9-4-86/77 F no - 101,1st floor, Salarjung colony, Tolichowki, Hyd. has lost my Indian passport no. P7059645 near my house. If found please contact- 9394161005 NT-328340

★I, Bulusu Saikrishna S/o. B.N.Murthy R/o. Anandnagar Colony, Khairatabad. Lost my passport no. B2581376 while travelling from GHMC to Anand Nagar Colony. If anybody found call: 8332879062. NT-327807

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-
Cell: 9848077857
: 9182777126 : 9182777805
: 9182777202 : 9182777806 : 9182777204
ECIL: 9182777125 : 9182777209 : 9182777205